## ధరణీతో రైతులకు ఎంతో భద్రత



పర్వతగిరి: సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు ఎంతో భద్రత ఏర్పడింది. ధరణి లేని సమయంలో అనేక గొడవలు ఉండేవి. రెవెన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేసి, ధరణి పోర్టల్ ఏర్పాటు చేయడంతో రైతులకు భూరికార్డుల పరంగా ఉపయోగపడుతున్నది. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామంటున్నరు. 24గంటల కరెంటు వద్దని అవగాహన లేకుండా మాట్లాడుతున్నరు. గతంలో మా తల్లిదండ్రులు రాత్రి కరెంటుతో అనేక అవస్థలు పడ్డరు. ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తున్నందున ఇబ్బందులు తప్పాయి. కాంగ్రెస్ పార్టీపై రైతులకు నమ్మకం లేదు. రైతులకు అండగా ఉన్న బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటాం.

*- ఆకుల రవీందర్, రైతు, పర్వతగిరి*

## ఖర్చు లేకుండా పట్టాలు అయితానయ్



హసన్‌పర్తి: ధరణీ వచ్చినంక ఖర్చు లేకుండా భూములు రిజిస్ట్రేషన్ అయితానయ్. ఒకప్పుడు భూముల రిజిస్ట్రేషన్ కావాలంటే పనులు వదులుకొని పోయేది. ఆఫీసుల కాడ దళారులకు అడిగినంత డబ్బులు ఇచ్చేది. పైసలు పోయేదికాని పనులు కాకపోయేది. కేసీఆర్ వచ్చినంక ధరణి పోర్టల్ తెచ్చి భూములకు రక్షణ కల్పించిండు. తాతల తండ్రుల కానుంచి కాని భూముల పట్టాలు ధరణీ వచ్చినంక పిల్లల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసిండ్లు. మీసేవలో అప్లై చేసుకున్న ఒక్క రోజులోనే తహసీల్దార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసి వెంటనే పట్టాపాస్ బుక్ ఇస్తాండ్లు. దళారుల వ్యవస్థ పోయింది. అమ్మెటోళ్లకు, కొనేటోళ్లకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ధరణి పోర్టల్ మేలు చేస్తోంది.

*- టీఆర్‌కే రెడ్డి, భీమారం గ్రామం, హసన్‌పర్తి మండలం*



## బీఆర్ఎస్ వెంటే వర్ధన్నపేట యువత

న్యూశాయంపేట, నవంబర్ 24: వర్ధన్నపేట నియోజకవర్గ యువత బీఆర్ఎస్ వెంటే ఉన్నారని వర్ధన్నపేట బీఆర్ఎస్ యూత్ నాయకులు అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో పైసలిచ్చి టికెట్ కొనుక్కున్న కేఆర్ నాగరాజుకు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇండ్లు కూడా సరిగా తెలియవన్నారు. నియోజకవర్గంలో యువత కాంగ్రెస్ పార్టీ పక్షాన లేరని, బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు కొమ్ము శివరామకృష్ణ, జక్కీ శ్రీకాంత్, కొమ్ము రమేశ్, పసునూరి అనిల్, పొగాకు నరేశ్, ఎండీ సల్మాన్, గరిగె ప్రవీణ్, జగాని రఘురామ్, మేకల తేజ, బండి వంశీ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

## బైక్‌ల చోరీ నిందితుడి అరెస్ట్

### రూ.7.5లక్షల విలువైన 25 బైకులు స్వాధీనం

కాశీబుగ్గ, నవంబర్ 24: బైకులు చోరీ చేస్తున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, సుమారు రూ.7లక్షల 5వేలు విలువైన 25 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు మామునూర్ ఏసీపీ సి.సతీష్‌బాబు తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేనుసారం ఎనుమాముల సీఐ మహేందర్, ఎస్సై పోగుల శ్రీకాంత్ ఇటీవల బాలాజినగర్ జంక్షన్‌లో తనిఖీలు చేశారు. బైకుపై అనుమానాస్పదంగా కనిపించిన ములుగు జిల్లా వెంకటాపుర్ మండలం బొద్దువానిపల్లి, నారాయణపూర్‌కు చెందిన కంప విజయ్‌ను పట్టుకున్నారు. భూపాలపల్లి ఆజాంనగర్‌లో నివసిస్తున్నాడు. చెడు అలవాట్లకు బానిసై చిన్నప్పుడే వరంగల్ రైల్వేస్టేషన్‌లో నేరస్తులతో స్నేహం చేసి చోరీలకు అలవాటు పడ్డాడు. అతడిపై ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు, మిల్స్‌కాలనీ స్టేషన్‌లో ఒకటి, మట్టెవాడలో ఒక్కటి కేసులు ఉండగా జైలుకు వెళ్లి బయటకు వచ్చాడు. ప్రస్తుతం ఏడు కేసులు ఉండగా 25 బైకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సీఐ, ఎస్సైతోపాటు ఏఎస్ఐ ఉప్పలయ్య, సిబ్బందికి ఏసిపి సతీశ్‌బాబు చేతుల మీదుగా నగదు రివార్డు అందజేశారు.

# మళ్లీ వచ్చేది కారే.. అభివృద్ధి చేసేది కేసీఆర్ సారే..

- గొంతులో ప్రాణం ఉండగా ల్యాండ్ పూలింగ్ ఉండదు
- బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్
- ఐనవోలు మండలంలో ఎన్నికల ప్రచారం



ఐనవోలు: నందనంలో ఇంటింటా ప్రచారంలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్

ఐనవోలు, నవంబర్ 24: 'వచ్చేది కారే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ సారే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపాలెం, నందనం, కక్కిరాలపల్లి, పంథిని, పున్నేల్, ఐనవోలులో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. తొలుత అరూరికి మహిళలు మంగళహారతులు, కార్యకర్తలు గజామాలతో ఘన స్వాగతం పలికారు. కక్కిరాలపల్లిలో అన్ని కుల సంఘాలతోపాటు సర్వమత పెద్దలు అరూరికి శాలువాలతో సన్మానించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారెంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మొద్దని అన్నారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. తాను నియోజకవర్గానికి రూ.53కోట్ల నిధులతో పలు పనులు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రాన్ని గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ చేసి రూ.124కోట్లతో నలువైపులా డబుల్ లేన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ కూడలి విస్తరించిన విషయం గుర్తుచేశారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కాలేజీ కోసం రూ.14కోట్లతో మంజూరు చేయించినట్లు చెప్పారు. ఐనవోలును మండల కేంద్రం చేసుకున్నామని, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను అధిక మెజార్టీలో గెలిపించాలని అభ్యర్థించారు. తన గొంతులో ప్రాణం ఉండగా ల్యాండ్ పూలింగ్ ఉండదని హామీ ఇచ్చారు.

### ఢిల్లీ పార్టీలు మనకెందుకు?

కాంగ్రెస్ మళ్లీ మాకు ఒక్క అవకాశం ఇవ్వాలని మాయమాటలు చెబుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఆగం చేయడానికి వస్తున్నారు. కరెంటు మూడు గంటలు చాలని, రైతుబంధు వద్దంటున్న, ఇంకో తీరుగా మాట్లాడుతున్న మరో ఢిల్లీ పార్టీలు



నందనంలో అరూరికి సన్మానం

మనకు అవసరమా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కొట్లాడి తెచ్చిన తెలంగాణను అభివృద్ధి చేస్తుంటే ఢిల్లీ పార్టీలు అధికారం కోసం మాయమాటలు చెబుతూ వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే అన్నిరకాల పింఛన్లు రూ.2,016 నుంచి రూ.5,016 పెరుగుతాయని పేర్కొన్నారు. అసైండ్ ల్యాండ్‌కు పట్టాలు ఇవ్వనున్నట్లుగా వివరించారు. నియోజకవర్గంలో అర్హులందరికీ దళితబంధు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గురించి ప్రజలకు తెలుసని, ఉద్యోగ విరమణపొంది, నేరుగా డబ్బులు పెట్టి కాంగ్రెస్ పార్టీలో సీటు కొన్న వ్యక్తి సేవ చేస్తాడా అనేది ఆలోచన చేయాలన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్ల పేర అమాయ ప్రజలను కాల్చి చంపాడని, బీజేపీ అభ్యర్థి ఐదేండ్లు పరిపాలించిన సమయంలో మనం పదేండ్లు వెనక్కిపోయామని తెలిపారు. మీ బిడ్డగా నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా పని చేసిన తనను ఆశీర్వదించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, జిల్లా రైతుబంధు సమిగి కోఆర్డినేటర్ లలితాయాదవ్, ఎంపీపీ మధుమతి, వైస్ ఎంపీపీ మోహన్, సొసైటీ వైస్ చైర్మన్లు టీసీఆర్, బాబు, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి రవీందర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జయపాల్, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ రాజు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

వర్ధన్నపేట, నవంబర్ 24: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు శుక్రవారం వర్ధన్నపేటలో ముమ్మరంగా ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే అరూరి సీఎం కేసీఆర్ సహకారంతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మల్లారెడ్డిపల్లిలో..

హసన్‌పర్తి: మండలంలోని మల్లారెడ్డిపల్లిలో ఎంపీపీ కేతపాక సునీతారాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి అరూరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కేతపాక చిన్ని, గుండా సూరయ్య, ఆళ్ల శంకరయ్య, కోడెల బాబు, కిషన్, భాస్కర్, సాంబమూర్తి, మహిళలు పాల్గొన్నారు.

### 'అరూరి'తోనే విలీన గ్రామాల అభివృద్ధి

కాశీబుగ్గ: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపుతోనే విలీన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచనా సారయ్య అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ నగర్‌లో ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అరూరి చేసిన అభివృద్ధిని చూసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం 14వ డివిజన్ ఏన్టీఆర్‌నగర్ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాజేందర్, కొత్తపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో అరూరి గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పిట్ట నగేశ్, ఈర్ల రాజు, అర్మూర్ కుమార్, ల్యాగల భిక్షపతి, పల్లెపాటి రమేశ్‌రెడ్డి, ఓర్సు అంజయ్య, డబిది సారంగం, చెరుకు హరిబాబు, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, రాజబాబు, ఆకుల వనజ, యండి.యాకుబీ, బోల్లె ప్రభావతి, ఎండీ నజియా, రమ, రాజమణి పాల్గొన్నారు.

### ఎస్ఆర్‌నగర్‌లో..

నగరంలోని 14వ డివిజన్‌లోని ఎస్ఆర్ నగర్‌లో పసులాది మల్లయ్య ఆధ్వర్యంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచనా సారయ్య ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహా, కేతిరి రాజశేఖర్, మచ్చర్ల స్టాలిన్, ఆఫీజ్, అంబాల సత్యం, పున్నం ప్రభాకర్, అశోక్, సంజీవ, రమేశ్, శంషు పాల్గొన్నారు.

### 3వ డివిజన్ పైడిపల్లిలో..

నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లిలోని 12వ బూత్ పరిధిలో అరూరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, 125వ బూత్ కమిటీ కన్వీనర్ జన్ను సారంగపాణి ఆధ్వర్యంలో ఈవీఎం నమూనాతో ప్రచారం నిర్వహించారు. కోకన్వీనర్ జన్ను కర్ణాకర్, యూత్ అధ్యక్షులు రమేశ్‌పాల్, మచ్చ విజేందర్, సదయ్య, బొల్లం విజయ్, జన్ను రవి, సంపత్, రమేశ్, కృష్ణ, రమేశ్, సతీశ్, సంజీవ, ఆదాం, సంపత్, రంజిత్, కళాస్వామి పాల్గొన్నారు.



కాశీబుగ్గ: పైడిపల్లిలోని ప్రచారం చేస్తున్న సారంగపాణి



కాశీబుగ్గ: ఎన్‌టీఆర్ నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తూర్పాటీ సులోచన



హసన్‌పర్తి: మల్లారెడ్డిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వర్ధన్నపేట: వర్ధన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు